# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 209 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 9 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




# సీఎం రేవంత్ పుట్టినరోజు

## మోదీ సహా ప్రముఖుల శుభాకాంక్షలు

**సీఎం రేవంత్ రెడ్డికి వెల్లువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలు**

**సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీ**

**రేవంత్‌కు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్ష**

హైదరాబాద్, నవంబర్ 8 (ప్రభాత ఉదయం)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు తన పుట్టినరోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని ప్రధాని తన సందేశంలో ఆకాంక్షించారు. ప్రధానితో పాటు ఇంకా పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు కూడా సీఎం రేవంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ కూడా రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ విషెస్ తెలిపారు. కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కుమార్ సైతం సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అమ్మవారి దయ, దీవెనలు రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా ఉండాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని బండి సంజయ్ ఆకాంక్షించారు. ఇలా రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖులు సీఎంకు శుభాకాంక్షలు చెప్పడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే

# రేవంత్ తప్పుడు ప్రచారం

**దమ్ము, ధైర్యముంటే బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటేనని నిరూపించాలి**

**రేవంత్, కేసీఆర్‌లకు టైముంటే రాష్ట్రానికి కేంద్రం చేసింది వివరిస్తాను**

**ఢిల్లీలో బీఆర్ఎస్-కాంగ్రెస్ ఒప్పందం వాస్తవమా కాదా?**

**రేవంత్ బ్యాడ్ బ్రదర్స్ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్**



హైదరాబాద్, నవంబర్ 8 (ప్రభాత ఉదయం)

హైదరాబాద్: తెలంగాణలో బ్యాడ్ బ్రదర్స్ ఎవరైనా ఉన్నారంటే సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆరేనని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి..అనేక ప్రాజెక్టుల్లో అవినీతికి పాల్పడి, నిరుద్యోగులు, మహిళలను మోసం చేసి, ఓటు బ్యాంక్ పాలిటిక్స్ చేసే, మజ్లిస్‌ను పెంచి పోషించి, వారి కనుసైగల్లో నడిచే బ్యాడ్ బ్రదర్స్ వారేనని ఎద్దేవా చేశారు.

'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే'అన్నట్టుగా కేటీఆర్, కిషన్‌రెడ్డిలను బ్యాడ్ బ్రదర్స్ అంటూ రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎవరు ఎవరికి బ్రదర్స్? ఎవరు ఎవరిని కాపాడుతున్నారు? కేసీఆర్‌ను కాపాడుతోంది కాంగ్రెస్ కాదా? రాహుల్‌గాంధీకి భయపడి వారిపై చర్యలకు ఎందుకు రేవంత్ వెనుకాడుతున్నావు'అని ప్రశ్నించారు.

రేవంత్‌ది ఫేక్, ఫ్రాడ్, ఫాల్స్, ఫెయిల్యూర్ ప్రభుత్వమని, బీఆర్ఎస్‌ది కూడా ఫేక్, ఫ్రాడ్, ఫాల్స్, ఫెయిల్యూర్ ఫ్యామిలీ ప్రైవేట్ లిమిటెడ్ సర్కార్ అన్నారు. గతంలో కేసీఆర్ ఫ్యామిలీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రభుత్వం, ఇప్పుడు సోనియా

..మిగతా 2లో



## మౌలిక సదుపాయాలతోనే

# దేశాభివృద్ధి

**మన దేశం ప్రగతి పథంలో దూసుకెళ్తోంది**

**ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ**

**వారణాసిలో నాలుగు వందేభారత్ రైళ్లు ప్రారంభం**

వారణాసి, నవంబర్ 8 (ప్రభాత ఉదయం)

ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఆర్థిక ప్రగతికి మౌలిక సదుపాయాలే అత్యధికంగా దోహదం చేస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. మన దేశం ప్రగతి పథంలో అత్యధిక వేగంతో దూసుకెళ్తోందని అన్నారు. ప్రధాని మోదీ శనివారం సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. బనారస్ రైల్వే స్టేషన్‌లో నాలుగు నూతన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకుంటే దేశం వేగంగా ప్రగతి సాధిస్తుందని స్పష్టంచేశారు. మౌలిక సుదుపాయాలు అంటే కేవలం రోడ్లు, వంతెనలు మాత్రమే కాదన్నారు. ఒక ప్రాంతంలో అన్ని రంగాల్లో

..మిగతా 2లో

## మాగంటి గోపీనాథ్ ఆస్తులపై

# ఆ ఇద్దరి కన్ను

**జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో**

**బండి సంజయ్ సంచలన ఆరోపణలు**

హైదరాబాద్, నవంబర్ 8 (ప్రభాత ఉదయం)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా శనివారం సాయంత్రం షేక్‌పేట్ శివాజీ విగ్రహం వద్ద కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోపీనాథ్ ఆస్తులపై సీఎం రేవంత్, కేటీఆర్ కన్ను పడిందని సంచలన ఆరోపణలు చేశారు. గోపీనాథ్ ఆస్తులను కాజేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. అందుకే ఫిర్యాదు చేసినా విచారణ చేయకుండా కుట్రలు చేస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. కంప్లయింట్ కాపీ పంపిస్తున్నా.. సీఎం రేవంత్ రెడ్డికి రోషం, పౌరుషం ఉంటే గోపీనాథ్ మరణంపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవాలు చెబుతుంటే.. నన్ను మతతత్వవాది అంటున్నారని ఫైర్ అయ్యారు. మతతత్వవాది అని బోర్డు ఇస్తే మెడలో వేసుకుని తిరిగేందుకూ వెనుకాడనని అన్నారు. 80 శాతం మంది హిందువులారా.. మీరంతా ఓటు బ్యాంకుగా మారి దమ్ము చూపండని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో షేక్‌పేట ఓటర్లు పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఉప ఎన్నికల్లో

..మిగతా 2లో





## పార్లమెంట్ శీతాకాల

# సమావేశాలు

**తేదీలు ఖరారు.. రాష్ట్రపతి ఆమోదం**

హైదరాబాద్, నవంబర్ 8 (ప్రభాత ఉదయం)

పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఈ తేదీలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా ప్రకటిస్తూ, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఫలప్రదమైన, అర్థవంతమైన చర్చలు జరగాలని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అత్యంత క్లుప్తమైన శీతాకాల సమావేశాల్లో ఇది ఒకటి కావడం గమనార్హం.

## ఆఫ్రికా పర్యటనకు

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**రాష్ట్రపతితో వెళ్లనున్న డీకే అరుణ**





న్యూఢిల్లీ, నవంబర్ 8 (ప్రభాత ఉదయం)

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆఫ్రికాలో జరిపే అధికారిక పర్యటనలో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ పాల్గొననున్నారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, వ్యవసాయం, సాంకేతికత, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. తెలంగాణ మహిళా నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఇదొక గొప్ప అవకాశంగా డీకే అరుణ భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళల పురోగతి, రైతుల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలకు జాతీయ స్థాయిలో

..మిగతా 2లో

# జూబ్లీహిల్స్‌లో కారు జోరు..




జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం ప్రచారం చేస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకులు ఎస్ వెంకటేశ్ తదితరులు

### ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్

### ఎక్కడికి వెళ్లినా.. బ్రహ్మరథం పడుతున్న ప్రజలు.

### షేక్ పేట్ డివిజన్లో ప్రచారంలో పాల్గొన్న మైలార్దేవపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్

రాజేంద్రనగర్, నవంబరు 8 (ప్రభాత ఉదయం) : జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న మాగంటి సునీత ను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవుపల్లి డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కోరారు. షేక్ పేట్ డివిజన్ లో శనివారం ఆయన పార్టీ నాయకులతో కలసి ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్ దేవుళ్లను కారు గుర్తుపై ఓటు వేసి సునీతమ్మ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు . కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండ కడుతూ,..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేద్దాం.. మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపిద్దాం.. అంటు ప్రచారం చేశారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుద్దాం అంటూ ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆదేశాల మేరకు షేక్ పేట్ బస్తీలల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండ్లగూడ కార్పొరేషన్ అధ్యక్షులు తో పాటు సీనియర్ నాయకులు లక్ష్మీ రాజ్ ఈర్లపల్లి ఎడ్ల కాడి సూర్యం ఈర్లపల్లి ప్రవీణ్ కొంపల్లి జగదీష్ రాజేష్ యాదవ్ ఆప్కో రాజు సునీల్ శివారెడ్డి ప్రదీప్ చిన్న ఎడ్ల కాడి గౌతమ్ , రాము , రవి , రాజ్ కుమార్ , చందు , శాంతి నాయక్ , మల్లేశ్వరి , పెంటయ్య యాదవ్ , తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.




## శంభునికుంటను కబ్జాల నుండి కాపాడాలి: సిపిఎం డిమాండ్

### గుర్రం డెక్కను,చెత్తను,పిచ్చి మొక్కలను తొలగించాలి

### దోమలను నివారించాలి... కుంటను సుందరీకరించాలి

పటాన్ చెరు,నవంబర్ 8 (ప్రభాత ఉదయం): అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో ఉన్న శంభునికుంటను కబ్జాదారుల నుండి కాపాడి ప్రజలందరికీ ఉపయోగపడేలా సుందరీకరించాలని సిపిఎం నేత నాయిని నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే సంతకాల సేకరణలో ప్రజలు,ప్రజాతంత్రవాదులు, మహిళలు,యువకులు,పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సిపిఎం సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పార్టీ నాయకులతో కుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరంగూడ,జయలక్ష్మి నగర్,సాయికాలనీతో పాటు పలు కాలనీలు ఉన్నాయని,కుంట ఇరువైపులా రోడ్డు ఉందని, వేలాదిమంది ప్రతి రోజూ ఈకుంట పక్కనుండే ముక్కు మూసుకుని ప్రయాణిస్తున్న పరిస్థితి ఉంది అన్నారు.కుంట నిండా కుళ్ళిపోయిన చెత్త,ప్లాస్టిక్ పేపర్లు,పిచ్చి మొక్కలు,డ్రైనేజీ నీటితో పెద్ద ఎత్తున దోమలు పెరిగాయి అన్నారు. దీంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు మలేరియా,డెంగ్యూ లాంటి రోగాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.భారీ వర్షాలు వచ్చినప్పుడు కాలనీలోని పలు ఇళ్ళు మునిగి పోతున్నాయని, కుంటలోకి నీరు వచ్చే కాలువలు,కుంట నుండి బయటికి పోయే కాలువలు కబ్జా అయ్యాయని ఆరోపించారు.ఇప్పటికే చెరువు సగభాగం కబ్జా అయిన పరిస్థితి ఉందని ఉన్న చెరువునైనా కాపాడి ప్రజలందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సునీత,పార్టీ సభ్యులు ఎం శ్రీనివాస్ రెడ్డి, బి అర్జున్,బివిఆర్ కే రాజు, వెంకటేశ్వరరావు,నరేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలతోనే దేశాభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

సమగ్రాభివృద్ధికి తోడ్పాటునందించే వ్యవస్థనే మౌలిక సదుపాయాలు అంటారని వివరించారు.

**విదేశీయులు ఆశ్చర్యపోతున్నారు**

"వందేభారత్ రైళ్లు దేశమంతటా పరు గులు తీస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల నుంచి విమానాలు మన దేశానికి రాకపోకలు సాగిస్తున్నాయి. కొత్తతరం భారతీయ రైల్వేకు వందేభారత్, నమోభారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు పునాదిగా నిలుస్తున్నాయి. మన అభివృద్ధి ప్రయాణం వేగం పుంజుకుంది. వందేభా రత్ అంటే భారతీయుల కోసం భారతీయు లు రూపొందించుకున్న రైళ్లు. ఇవి ప్రతి ఒక్కరికీ గర్వకారణం. వందేభారత్ రైళ్లను చూసి విదేశీయులు కూడా ఆశ్చర్యపోతు న్నారు. మన వనరులను మెరుగుపర్చు కోవడంలో ఈ రైళ్లు మైలురాయి లాంటివి. దేశమంతటా 160కిపైగా వందేభారత్ రైళ్లు పరుగులు తీస్తుండడం సంతోషంగా ఉంది.

**'వికసిత్ కాశీ' నుంచి 'వికసిత్ భారత్'**

ఉత్తరప్రదేశ్‌లో ఆధ్యాత్మక పర్యాటకం నానాటికీ ఊపందుకుంటోంది. దేశ విదేశాల నుంచి పర్యాటకులు తరలివస్తు న్నారు. దీనివల్ల ప్రభుత్వానికి రూ.వేల కోట్ల ఆదాయం లభిస్తోంది. పుణ్యక్షేత్రాల సందర్శన మన సంస్కృతిలో భాగం. ఆధ్యాత్మిక యాత్రలు దేశ ఆత్మను అనుసంధానిస్తాయి. ప్రయాగ్‌రాజ్, అయోధ్య, హరిద్వార్, చిత్రకూట్, కురుక్షేత్ర వంటి పుణ్యస్థలాలు మన ఆధ్యాత్మిక విశ్వాసానికి కేంద్ర స్థానాలు. వందేభారత్ రైళ్ల రాకతో మన పుణ్యక్షేత్రాల మధ్య అనుసంధానం ఏర్పడింది. కాశీ విశ్వనాథుడిని గతేడాది 11 కోట్ల మందికిపైగా భక్తులు దర్శించుకున్నారు.

అయోధ్యలో రామమందిర నిర్మా ణం తర్వాత 6 కోట్ల మంది వచ్చారు. శ్రీరాముడి ఆశీస్సులు స్వీకరించారు. భక్తుల రాకవల్ల ప్రభుత్వానికి ఆదాయంతోపాటు స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ప్రధానంగా యువతకు లబ్ధి చేకూరుతోంది. 'వికసిత్ కాశీ' నుంచి 'వికసిత్ భారత్' కలను నెరవేర్చడానికి ఇక్కడ మరిన్ని ప్రాజెక్టులు ప్రారంభిస్తాం" అని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. వందేభారత్ రైళ్ల ప్రారంభోత్సవంలో రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కొత్త రైళ్లు బనారస్ - ఖజురహో, లక్నో-శహరాన్‌పూర్, ఫిరోజ్ పూర్-ఢిల్లీ, ఎర్నాకుళం-బెంగళూరు మధ్య ప్రయాణిస్తాయి.

**కాశీ పిల్లలు నాకు గర్వకారణం**

వారణాసిలో వందేభారత్ రైళ్లు ప్రారంభించిన అనంతరం ఓ రైలులో చిన్నారులతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా మాట్లాడారు. కొందరు పిల్లలు పద్యాలు, కవితలు చదివి వినిపించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తంచేశారు. 'వికసిత్ కాశీ, వికసిత్ భారత్, సురక్షిత భారత్'పై కవితల రూపంలో తమ భావాలు పంచుకున్న చిన్నారులను అభినందించారు. నైపుణ్యం కలిగిన కాశీ చిన్నారులను చూసి స్థానిక ఎంపీగా ఎంతగానో గర్విస్తున్నానని చెప్పారు. దేశవ్యాప్తంగా జరిగే కవి సమ్మేళనాలకు ఇక్కడి పిల్లలను తీసుకెళ్లే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలతో కవి సమ్మేళనాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. వందేభారత్ రైళ్లు ప్రారంభించినప్పుడు పిల్లలకు వేర్వేరు అంశాలపై పోటీలు నిర్వహించాలని సూచించారు. దేశ అభివృద్ధి, వందేభారత్ రైళ్లు, అభివృద్ధి చెందిన భారత్‌కు సంబంధించిన ఊహాచిత్రాలు, పద్యాలపై ఈ పోటీలు ఉండాలన్నారు.



సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

## విజయవంతంగా ముగిసిన సీఐటీయు జిల్లా మహాసభలు

### సిఐటియు జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా రాపర్తి రాజు, సుంచు విజేందర్ ఎన్నిక

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 08(ప్రభాత ఉదయం): సీఐటీయు జనగామ జిల్లా 4వ మహాసభ విజయవంతం ముగిసాయి, ఈ సభలకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ, రాష్ట్ర కార్యదర్శులు పుప్పాల శ్రీకాంత్, బి.మధు, యాటల సోమన్న లు ముఖ్యఅతిథిగా హాజరుకాగా,ఈ మహాసభలో నూతన జిల్లా కమిటీ, ఆఫీస్ బేరర్స్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.సిఐటియు జనగామ జిల్లా అధ్యక్షుడిగా రాపర్తి రాజుజిల్లా కార్యదర్శిగా సుంచు విజేందర్,కోశాధికారి గా అన్నెబోయిన రాజు, ఉపాధ్యక్షులుగా చిట్యాల సోమన్న, కోడెపాక యాకయ్య, పొదల నాగరాజు, సహాయ కార్యదర్శులుగా బస్వ రామచంద్రం, బూడిద ప్రశాంత్, బైరగోని అంజుమ్, జిల్లా కమిటీ సభ్యులుగా జోగు ప్రకాష్, తాండ్ర ఆనందం, బత్తిని వెంకన్న గుండెబోయిన రాజు, మాచర్ల కుమారస్వామి, నీల శ్రీనివాస్, గంగరబోయిన మల్లేష్ రాజు, కచ్చగల్ల వెంకటేష్, ఎండి మైముదా, బోట్ల వెంకటేష్, జోగు కళమ్మ, తో పాటు చిల్పూరు, తరిగొప్పుల, నర్మెట, కొడకండ్ల, హమాలి రంగం కు కో ఆప్షన్ కేటాయించడం జరిగింది. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాపర్తి రాజు సుంచు విజేందర్ మాట్లాడుతూ మహాసభలు విజయవంతం చేసిన కార్మికులకు శ్రేయోభిలాషులకు అభినందనలు తెలుపుతూ, జిల్లాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.




క్యారమ్స్ లో విజయం సాధించి సిల్వర్ మెడల్ తీసుకుంటున్న సదానందం చెల్లి.. మెడల్, సర్టిఫికెట్ తో సదానందం చెల్లి

## ఐసీఏఆర్ ఇంటర్ జోనల్ స్పోర్ట్స్ మీట్ క్యారమ్స్‌లో సిల్వర్ మెడల్ సాదించిన ఐఐఆర్ఆర్ ఉద్యోగి సదానందం చెల్లి

బుద్వేల్, నవంబరు 8 (ప్రభాత ఉదయం) లక్నో లో గల ఇండియన్ షుగర్ కేన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐ ఎస్ ఆర్ ఐ) లో ఈ నెల నాలుగో తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) ఇంటర్ జోనల్ స్పోర్ట్స్ మీట్ లో రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) లో టెక్నికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న సదానందం చెల్లి క్యారమ్స్ లో సిల్వర్ మెడల్ సాదించారు. దేశ వ్యాప్తంగా ఐసీఏఆర్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్నారు. క్యారమ్స్ లో సదానందం చెల్లి అత్యంత ప్రతిభ కనబరిచి క్యారమ్స్ సిల్వర్ మెడల్ సాదించడంతో సంతోషం వ్యక్తం చేశారు. సదానందం చెల్లి ని ఐఐఆర్ఆర్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం తో పాటు శాస్త్రవేత్తలు, ఉద్యోగులు అభినందించారు. ఐఐఆర్ఆర్ పేరును ఇంటర్ జోనల్ స్పోర్ట్స్ మీట్ లో నిలబెట్టారని ప్రశంసలతో ముంచెత్తారు.



## లోక్ కళ్యాణార్థం వీరశైవ లింగాయత్ పాదయాత్ర

### మద్దతు పలికిన యువనేత పృథ్వీరాజ్

పటాన్ చెరు నవంబర్ 8,(ప్రభాత ఉదయం): లోక కళ్యాణార్థం బీరంగూడ వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బీరంగూడ నుండి గణేష్ గడ్డ దేవాలయం వరకు నిర్వహించిన పాదయాత్రలో భాగంగా, పటాన్‌చెరులోని బసవేశ్వర విగ్రహం వద్ద పాదయాత్ర చేస్తున్న వీరశైవ లింగాయత్ భక్తులకు మాదిరి పృథ్వీరాజ్ శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సుధాకర్ గురుస్వామి, వీరశైవ లింగాయత్ సమాజం పటాన్‌చెరువు పెద్దలు ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్రికా పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మొదటి పేజీ తరువాయి...

గుర్తింపు లభించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ పర్యటనతో భారత్-ఆఫ్రికా సంబంధాలు కొత్త దిశగా పయనిస్తాయని, అదే సమయంలో తెలంగాణ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా ఇనుమడిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## మాగంటి గోపీనాథ్ ఆస్తులపై ఆ ఇద్దరి కన్ను

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. హిందువులు వర్సెస్ ముస్లింల మధ్యే ఎన్నికలు జరగబోతున్నాయని అన్నారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కలిసి ఒక్కో ఓటుకు రూ.10 వేలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి.. కాంగ్రెస్ నేతలు ముస్లింలకు ప్రత్యేకంగా కుట్టు మిషన్లు, మిక్సర్లు, గ్రైండర్లు ఇస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు అవకాశమిస్తే జూబ్లీహిల్స్‌కు చేసిందేమీ లేదు.. అందుకే ఈసారి బీజేపీ అవకాశం ఇవ్వాలని కోరారు. కేటీఆర్ నెంబర్ వన్ చోర్ అని ఫైర్ అయ్యారు. ముడుతల చొక్కా, రబ్బర్ చెప్పులేసుకునే తిరిగే కేటీఆర్‌కు వేల కోట్లు ఎట్లా వచ్చాయి? అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో వేల మంది రైతులు చనిపోయిన సంగతి మర్చిపోదామా? అని జూబ్లీహిల్స్ ఓటర్లకు అడిగారు. కాంగ్రెస్ మన ఇండ్ల మీదకు హైడ్రాను పంపుతోంది.. ఇప్పటివరకు అనేక హిందువుల ఇళ్లు కూల్చేసింది.. ఇదంతా మర్చిపోదామా? అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మోడీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులిస్తుంటే.. కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని కూల్చిన నీచులు.. జూబ్లీహిల్స్‌ను ఎలా బాగు చేస్తారని అన్నారు. బీజేపీని గెలిపిస్తే అయోధ్య నుండి పూజారులను పిలిపించి పెద్దమ్మ గుడిని కట్టిస్తా అని బండి సంజయ్ ప్రకటన చేశారు. అమిత్ షాను పిలిపించి పూజలు చేయిస్తానని చెప్పారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే రేవంత్ తప్పుడు ప్రచారం

మొదటి పేజీ తరువాయి...

ఫ్యామిలీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటమి భయంతో సీఎం రేవంత్‌రెడ్డి సోయి తప్పి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

శనివారం బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం కాదని, చీమూనెత్తురు, దమ్మూధైర్యం ఉంటే ఏ విషయంలో బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటయ్యాయో చూపాలని సవాల్ విసిరారు.

**రానున్న రోజుల్లో అసలు ఆట మొదలుపెడతాం**

'రాష్ట్రంలో ఇంకా అసలు ఆట మొదలు కాలేదు. తెలంగాణలో బీజేపీ సత్తా ఏమిటో చూపిస్తాం. మీరు చేసిన పనులు ఏమిటో ప్రజలు తెలుసుకుంటున్నారు. రానున్న రోజుల్లో మా ఆట మొదలుపెడతాం. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల కింద ఉన్న భూమి కదులుతుంది'అని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. సీఎం ప్రజల్లోకి వెళ్లేటప్పుడు, తాను ఏం చేశాడో చెప్పి ప్రత్యర్థిని విమర్శిస్తూ ఓట్లు అడగాల్సి ఉండగా, అమలు కాని హామీలపై ఒక్కమాట కూడా రేవంత్ మాట్లాడడం లేదన్నారు.

కాంగ్రెస్‌పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను మళ్లించే వ్యూహంలో భాగంగానే తనపై, ప్రధాని, బీజేపీపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని తెలిపారు. 'రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లకు సమయం ఉంటే, తెలంగాణకు కేంద్రం ఏం చేసిందో వివరించడానికి సిద్ధంగా ఉన్నాను. వచ్చే..వినే ధైర్యం మీకు ఉందా'అని సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలో జరిగిన లక్ష కోట్ల అవినీతి డబ్బులు కక్కిస్తానన్న రాహుల్‌గాంధీ.. రూ.లక్ష కూడా బయటకు తీశాడా అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.

ఢిల్లీ స్థాయిలో బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ఒప్పందం కుదిరింది. ఇది వాస్తవం కాదా అని నిలదీశారు. 'ఫోన్ ట్యాపింగ్, విద్యుత్, ధాన్యం, భూముల కొనుగోళ్ల కేసులు ఏమయ్యాయి? రేవంత్‌రెడ్డీ..ఒక్క బీఆర్ఎస్ నేతపైనా చర్యలు తీసుకున్నావా'అని ప్రశ్నించారు.

**ఆ రెండు పార్టీలకు ఓటేస్తే మోసపోయినట్లే: కిషన్‌రెడ్డి**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే మనల్ని మనం మోసం చేసుకున్నట్లేనని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా శనివారం మధురానగర్ ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఈ ఒక్క సీటు గెలిచినంత మాత్రాన జరిగే మార్పు ఏమీ ఉండదని అన్నారు. 'బీజేపీకి ఓటు వేసి మోదీకి మద్దతు ఇవ్వండి. రహమత్‌నగర్, వెంగళరావునగర్, బోరబండ కాలనీల్లో కేసీఆర్ ఒక్కసారి పాదయాత్ర చేస్తే ఆయన చేసిన అభివృద్ధి ఏంటో అర్థమవుతుంది. వర్షం వస్తే రోడ్లన్నీ మునిగిపోతున్నాయి.

ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందకపోవడానికి కారణం ఎవరు? కేసీఆర్ దీనికి బాధ్యుడు కాదా'అని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎం చేతిలో కీలు'మ్మలుగా మారిపోయాయన్నారు.

# గ్రామంలో వివక్ష లేకుండా కలిసి ఉంటామని గ్రామస్తుల తీర్మానం

**ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలో కుమ్మరి కులస్తుల కుల బహిష్కరణ పై విచారణ జరిపిన పోలీసులు**

**గ్రామంలో మరోసారి ఇలాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తగా ఉండాలి**

జనగామ, నవంబర్ 08(ప్రభాత ఉదయం) : జనగామ మండలం ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలో కుమ్మరి కులస్తుల పై ఇటీవల చోటు చేసుకున్న కుల బహిష్కరణ అంశం పై జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజా మహేంద్ర నాయక్ ఏసీపీ పండరి చేతన్ లు తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో శనివారం జనగామ సీఐ కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఏసీపీ పండరి చేతన్, పోలీస్ అధికారులు గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి గత కొన్ని రోజులుగా ఏర్పడిన అపార్థాలు, విభేదాల పై సమగ్రంగా విచారణ జరిపారు. సామాజిక సమగ్రత, విలువలు, చట్టపరమైన బాధ్యతలు గురించి గ్రామ ప్రజలకు వివరించారు. కుల వివక్ష, సామాజిక బహిష్కరణ



ఓబుల్ కేశవపూర్ గ్రామస్తులతో మాట్లాడుతున్న ఏసీపి

చట్టపరంగా నేరమని అధికారులు స్పష్టం చేశారు. గ్రామం అభివృద్ధికి శాంతితో అందరూ ఐక్యంగా ఉండటం అవసరమని సూచించారు. గ్రామంలో యువత, పెద్దలు, మహిళలు సహా అన్ని వర్గాల్లో ఈ విషయంలో అవగాహన కల్పించారు. గ్రామంలో ఇక పై ఏ విధమైన కుల వివక్ష లేకుండా అందరూ కలిసి ఉండాలని అన్ని వర్గాలు ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. పూర్వం మాదిరిగానే గ్రామంలో జరిగే శుభ, అశుభ కార్యక్రమాలకు, పండుగల, వేడుకలలో కుమ్మరి కులస్తుల వద్ద నుంచే కుండలు తీసుకుంటామని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. కుల బహిష్కరణ ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి కుల వివక్ష చర్యలు, బహిష్కరణలు జరిగితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సత్యనారాయణ రెడ్డి స్థానిక ప్రజలకు సూచించారు. గ్రామంలో శాంతి భద్రతలు నిలుపుకోవడానికి పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగి స్తుందని వెల్లడించారు. గ్రామ పెద్దలు, యువతకు చట్టపరమైన అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పోలీస్ శాఖ అధికారులు స్థానిక గ్రామ ప్రజలకు హెచ్చరికలు, మార్గదర్శకాలు తెలియజేశారు. ఈ సమావేశంలో జనగామ సీఐ, ఎస్సై చెన్నకేశవులు, పోలీస్ సిబ్బంది, గ్రామంలోని బిసి, ఎస్సి, ఎస్టీ, కుమ్మరి కులస్తులు హాజరయ్యారు.


మార్కెట్ పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శివరాజ్

## ఏఎంసీ పాలకవర్గం నిత్యం అభివృద్ధి కోసం పాటుపడుతుంది

**చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 08(ప్రభాత ఉదయం): జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ ని ప్రజా ప్రభుత్వం లో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామని తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు చేసారు. జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డు లో నూతన 5000 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం గురించి, మార్కెట్ యార్డ్ నందు సోలార్ లైటింగ్ గురించి, లింగాల ఘనపూర్, రఘునాథ్ పల్లి మండలాల్లో ఉన్న 5000 మెట్రిక్ టన్నుల నాబార్డ్ గోదాములకు రోడ్డులు నిర్మాణం చేపట్టడం గురించి, తీర్మానం చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న పలు పనులు తొందర్లో పూర్తి చేస్తామన్నారు. అనంతరం మార్కెట్ యార్డు లో పని చేస్తున కార్మికుల కోసం సంఘం నాయకులు నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు ( శివ), డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్, నామాల శ్రీనివాస్, శీలం కొండల్ రెడ్డి, బోట్ల నర్సింగరావు, ఎండీ భాష్మియా, నీలం మోహన్, బండ కుమార్, తోటకూరి రమేష్ యాదవ్, పర్ష సిద్దేశ్, నామబండి రవీందర్, వనపర్తి శ్రీనివాస్, ఏఎంసి సూపర్వైజర్ బోట్ల శ్రీనివాస్ హమాలీ సంఘం నాయకులు రాజు, వీరస్వామి, ఆయిలయ్య, ఎల్లయ్య,మధుమరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భూముల పరిరక్షణలో పేదలకు అండగా ఉంటాం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (బోడుప్పల్ మున్సిపల్) ఆగస్ట్ 08 (ప్రభాత ఉదయం) తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణలోని 33 జిల్లాల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం జరుపుకున్నారు. పలు విశాలపై క్షుణ్ణంగా చర్చించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు దుర్గ మైసయ్య మాట్లాడుతూ పేద ప్రజల భూములు అన్యాక్రాంతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో పేదల భూములను గత ప్రభుత్వం రికార్డులలో లేకుండా చేసిందని ఆరోపించారు. ప్రభుత్వాలు చేసిన తప్పులను ఎండగట్టి పేదల పక్షపాతిగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు . భూ పరిరక్షణలో భాగంగా పేద ప్రజలకు అండగా నిలిచేందుకు రాష్ట్రంలో భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేసేందుకై ఈ సమీక్ష సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని 33 జిల్లాల భూ పరిరక్షణ సమితి ప్రతి ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ జయధీర్ తిరుమల రావు

## సలాం జనగాం చరిత్రలో నిలిచిపోతుంది

**పరిశోధనలు చేయడానికి ఈ పుస్తకం పరిశోధకులకు ఉపయుక్తంగా ఉంటుంది**

**ప్రముఖ చరిత్ర పరిశోధకులు ప్రొఫెసర్ జయదీర్ తిరుమల్ రావు**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 08(ప్రభాత ఉదయం): సమగ్రమైన చరిత్ర రికార్డు చేయడానికి స్దానిక చరిత్ర పునాది అవుతుందని, ప్రముఖ చరిత్ర పరిశోధకులు ప్రొఫెసర్ జయదీర్ తిరుమల్ రావు అన్నారు. శనివారం జనగామ విజయ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సాహితి, జనగామ రచయితల సంఘం సంయుక్త అధ్వర్యంలో సలాం జనగాం పుస్తకాన్ని సినీయర్ జర్నలిస్టు పాశం యాదగిరి ఆవిష్కరించారు. ఈ సభకు తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందచారి అద్యక్షత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల్ రావు మాట్లాడుతూజనగామ వేయేండ్ల చరిత్ర సలాం జనగాం పేరిట పుస్తకాన్ని సృజించిన రచయిత సాంబరాజు యాదగిరి అభినందనీయులని, చరిత్రలో నిలిచిపోతుందనిజనగామ ప్రాంతంలో చాళుక్యుల కాలం నుండి జనగామ జిల్లా సాధన వరకు ఉన్న చరిత్రను గ్రంథస్థం చేసి భవిష్యత్తు తరాలకు ఒక మార్గదర్శకంగా ఈ పుస్తకం నిలుస్తుందని అన్నారు. పరిశోధనలు చేయడానికి ఈ పుస్తకం పరిశోధకులకు ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. కేంద్ర సాహిత్య యువ పురస్కార అవార్డు గ్రహీత డా. పసునూరి రవీందర్ సలాం జనగాం పుస్తక పరిచయం చేశారు. ఈ సందర్భంగా రచయిత సాంబరాజు యాదగిరి మాట్లాడుతూ జనగామ చరిత్రను లిఖించడానికి మూడు సంవత్సరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిశోధించి పుస్తకాన్ని రాయడం జరిగిందని ఆయన అన్నారు. పుస్తకానికి ఎంతోమంది సహాయ సహకారాలు అందించారని వారికి ధన్యవాదాకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మశ్రీ ప్రసాద్ రావు, సామాజిక విశ్లేషకులు జి రాములు, చరిత్ర విశ్లేషకులు ఎండి.అబ్బాస్, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ గోపాల్ రెడ్డి, కనకరెడ్డి, నల్ల అరుణ, గంగసాని భారతి, పానుగంటి రామమూర్తి, కోడం కుమారస్వామి, జి.కృష్ణ, లగిశెట్టి ప్రభాకర్, అయిలా సోమనర్సింహచారి, నక్క సురేష్, పెట్లోజు సోమేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిధులకు,కవులను ఘనంగా సన్మానించారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే గెలుపు

**వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుతో కలిసి చంద్రారెడ్డి విస్తృత ప్రచారం**


పటాన్ చెరు, నవంబర్ 8 (ప్రభాత ఉదయం) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని కాంగ్రెస్ సీనియర్ నేత చంద్రారెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట్ ఎమ్మెల్యే నాగరాజు తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి శనివారం గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ రాజు, మాజీ వార్డు సభ్యుడు భాస్కర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వివోఏపై అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నాము

**సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మప్ప**

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 8(ప్రభాత ఉదయం) దరూర్ మండలం రేవుల పల్లి గ్రామ వివోఏపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయు అనుబంధం) జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి సంఘాల తిమ్మప్ప అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దరూర్ మండలం రేవులపల్లి గ్రామ వివో ఏ పై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని వి ఓ ఏ ఉద్యోగుల సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. శుక్రవారం రేవులపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా కొందరు వ్యక్తులు అక్కడికి వచ్చి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభించకుండా అడ్డుకోవడమే కాక రైతులకు సైతం ఇబ్బందులు కలిగించారని అన్నారు. గతంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వహణ విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వివో ఏ పై దుష్ప్రచారం చేస్తున్నారని కొనుగోలు సెంటర్ నిర్వహణ కేవలం వివోఏ ఆధ్వర్యంలోనే నడవదని ఐకెపి కి సంబంధించిన అధికారులు, మహిళా సంఘాల బాధ్యుల సమక్షంలో సెంటర్ల నిర్వహణ జరుగుతుందని గత సంవత్సరంలో జరిగిన సెంటర్ నిర్వహణకు సంబంధించి అధికారులు ఆడిట్ కూడా నిర్వహించారని ఆడిట్ లో అవినీతి జరిగినట్లుగా ఎలాంటి ఆరోపణలు రాలేదని సెంటర్ నిర్వహణ పారదర్శకంగా జరిగిందని, కానీ ఇప్పుడు కావాలనే దురుద్దేశంతో కొంతమంది వ్యక్తులు వివో ఏ పై దుష్ప్రచారం చేస్తున్నారని ఇది పూర్తిగా అబద్ధమని అన్నారు. వివో ఏ దళితుడు అయినందున కులం తక్కువ వాడితో మేము ఎలా కలిసి ఉండాలి అనే అక్కసుతో కొందరు కుట్రపన్ని ఇలా ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వ్యక్తులపై చట్టపరంగా ముందుకు వెళ్తామని సంఘం ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. వివో ఏ పై ఆరోపణలు చేస్తున్న వ్యక్తులకు ఏమైనా అనుమానాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలి కానీ వివోఏ కు వ్యక్తిగతంగా పరువు నష్టం కలిగించేలా మీడియాలో అబద్ధాలు మాట్లాడుతూ వ్యక్తిగత పరువుకు భంగం కలిగించడం సరైనది కాదని హితవు పలికారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏమైన పొరపాట్లు జరిగి ఉంటే సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేతనాలు రాకున్నా ప్రభుత్వ కార్యక్రమాలను జయప్రదం చేస్తున్నామని అటువంటి తమపై కక్ష కట్టి రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి సంఘాల తిమ్మప్పతోపాటు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా నాయకులు లక్ష్మన్న, జావేద్ తదితరులు పాల్గొన్నారు.




సీఎం పుట్టినరోజు వేడుకలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## కొమురవెల్లిలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 08(ప్రభాత ఉదయం): డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆదేశాల మేరకు కొమురవెల్లి మండల కేంద్రంలో, కొమురవెల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రథసారథి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో సీఎం పేరు మీద పూజలు చేయించి, అనంతరం గోపురం వద్ద కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల రమేష్, మేరుగు కృష్ణ, లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, కాయిత శ్రీనాథ్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, బత్తిని నర్సింహులు, సానాది భాస్కర్, ఏర్పుల కృష్ణ, జంగని రవి, శెట్టిపల్లి విజేందర్, పంజాల మల్లేశం, స్వాములపల్లి రమేష్, బుడిగి అశోక్, ఏర్పుల రాజు, వంగ ప్రసాద్ రెడ్డి, ఉప్పల వంశీ, యేనిశెట్టి కిరణ్, కొయ్యడ ప్రశాంత్, సాయికృష్ణ , మల్లం బాలయ్య, జనగామ శ్రీకాంత్, దొడ్ల విష్ణుమూర్తి, పబ్బోజు రాములు చారి, ఎక్కలదేవి శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్, చింతల పర్శారాములు, దండు రమేష్, ఈగ కనకయ్య, బుడిగే ఐలేని, పొన్నం శేఖర్ పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక వ్యక్తి బలవన్మరణం

పటాన్ చెరు, నవంబర్ 8 (ప్రభాత ఉదయం): అప్పుల బాధ భరించలేక ఓ వ్యక్తి బలవంతంగా తనువు చాలించిన ఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చిట్యాల నిరంజన్ (45) అనే వ్యక్తి డ్రైవర్ గా పని చేస్తున్నాడు. మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని వనపర్తి కి చెందిన ఇతడు మద్యానికి బానిసవడంతో పాటు అప్పుల పాలయ్యాడు. దీంతో తీవ్ర ఆందోళన చెందిన నిరంజన్ శుక్రవారం సాయంత్రం తన ఇంట్లో ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడు. ఈ మేరకు పిర్యాదు అందుకున్న బొల్లారం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తి శ్రద్ధలతో భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు







గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 8(ప్రభాత ఉదయం)భక్త కనకదాసు జయంతిని సందర్భంగా శనివారం కె.టి.దొడ్డి మండలంలోని సుల్తాన్ పురం, చింతలకుంట, తదితర జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కనకదాసు విగ్రహాలకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్త కనకదాసు గొప్ప భక్తుడు, తత్వవేత్త, అనేక సంకీర్తనలు రాసిన మహా మేధావి, తన భక్తితో సైతం శ్రీకృష్ణుని ప్రత్యక్షంచేయించుకున్నటువంటి కవి, నేను అనే అహాన్ని వదిలి మనము అనే సమానత్వంతో ముందుకు సాగాలని చెప్పినటువంటి మహానీయుడని ఆయన సేవలను కొనియాడారు. తన సంకీర్తనల ద్వారా శ్రీకృష్ణున్ని మెప్పించిన మహా భక్తుడని, కర్నాటకలోని ఉడిపి గ్రామంలో భక్త కనకదాసు భక్తికి మెచ్చి శ్రీకృష్ణుడు వెనుక నుండి తిరిగి దర్శనం ఇచ్చారని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ,మాజీ, జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ ఎంపిపి విజయ్, ,సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు ఉరుకుందు, మైలగడ్డ చంద్రశేఖర్ విశ్వనాథ్ రెడ్డి, కృష్ణ రెడ్డి , నర్సింహులు, ఖాజా , వీరేష్, ఖాసీం నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబితమ్మ అంటే అభివృద్ధి

## రంగారెడ్డి జిల్లాలో సబితమ్మ చేసిన సేవలు గొప్పవి

### నిత్యం ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి జిల్లా, నవంబరు 8 (ప్రభాత ఉదయం) : సబితా ఇంద్రారెడ్డి అంటే అభివృద్ధికి సూచిక.... ఆమె ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి జరుగుతుందని నమ్మకం... విశ్వాసం. అందుకే ఆమెను దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముద్దుగా చేవెళ్ల చెల్లెమ్మ అని పిలుచుకునేవారు. 2000 సంవత్సరంలో చేవెళ్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గాన్ని అంచెలంచలుగా అభివృద్ధి చేశారు. ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూర్చారు.

**సబితమ్మ చేసిన అభివృద్ధిలో కొన్ని....**

సబితమ్మ హయంలోనే సరోజినీ దేవి కంటి ఆసుపత్రి నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు విస్తరించి ఉన్న పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే పూర్తయింది. శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి రూపకల్పన జరిగింది సబితమ్మ హయంలోనే. పీడీపీ చౌరస్తా నుంచి హిమాయత్ సాగర్ వరకు రేడియల్ రోడ్డు నిర్మాణం, రాజేంద్రనగర్ లో పేదలకు వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన గృహ నిర్మాణాలు, రాజీవ్ గృహకల్ప ఇండ్లు సబితమ్మ హయంలోనే పూర్తి చేసి పేదలకు అందించారు. నియోజకవర్గంలోని పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇళ్ల స్థలాలు ఇచ్చింది సబితమ్మ హయంలోనే. చేవెళ్ల నియోజకవర్గం లో రోడ్ల అభివృద్ధి జరిగింది సబితమ్మ చొరవతోనే అని చెప్పవచ్చు.

**అన్ని రంగాల్లో మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి :**

చేవెళ్ల నియోజకవర్గం నుంచి మారి మహేశ్వరం కు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన సబితా ఇంద్రారెడ్డి ఆ నియోజకవర్గ అభివృద్ధిలో కూడా ఎంతగానో పాలుపంచుకున్నారు. ఆమెలో మహేష్ వాలం రోడ్లు చక్కగా రూపుదిద్దుకున్నాయి. చెరువులు, కుంటలు అభివృద్ధి చెందాయి. నియోజకవర్గంలో అనేక నూతన పథకాలను ప్రవేశపెట్టారు.

**అందరి మనసులను చూరగొన్న సబితమ్మ :**

అమ్మ అని పిలిస్తే నేనున్నానని పలికే సబితమ్మ రంగారెడ్డి జిల్లా ప్రజల మనుషులను చూరగొన్నారు. ప్రజా సేవే ముఖ్యమని నీతిగా నిజాయితీగా రాజకీయాలలో రాణిస్తున్న సబితమ్మ ఈనాటి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తారని చెప్పవచ్చు.



## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన బొల్లారం బిఆర్ఎస్ నాయకులు

పటాన్ చెరు, నవంబర్ 8 (ప్రభాత ఉదయం): ఇటీవల పిత్రు వియోగం పొందిన మాజీమంత్రి హరీష్ రావును బొల్లారం బిఆర్ ఎస్ పార్టీ నేతలు పరామర్శించారు. శనివారం బొల్లారం నుండి జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో వెళ్ళిన పలువురు బిఆర్ ఎస్ నేతలు హరీష్ రావు స్వగృహంలో ఆయనను కలిసి పరామర్శించారు.




## లోక్ కళ్యాణార్థం వీరశైవ లింగాయత్ పాదయాత్ర

### మద్దతు పలికిన యువనేత పృథ్వీరాజ్

పటాన్ చెరు నవంబర్ 8,(ప్రభాత ఉదయం): లోక కళ్యాణార్థం బీరంగూడ వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బీరంగూడ నుండి గణేష్ గడ్డ దేవాలయం వరకు నిర్వహించిన పాదయాత్రలో భాగంగా, పటాన్‌చెరులోని బసవేశ్వర విగ్రహం వద్ద పాదయాత్ర చేస్తున్న వీరశైవ లింగాయత్ భక్తులకు మాదిరి పృథ్వీరాజ్ శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సుధాకర్ గురుస్వామి, వీరశైవ లింగాయత్ సమాజం పటాన్‌చెరువు పెద్దలు ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) నవంబర్ 08 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ గ్యారెంటీలు అమలు చేస్తున్న ధీరుడు అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కృషిచేసిన నాయకులని తెలంగాణ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. జడ్పీటీసీ నుండి ఎంపీ ఎమ్మెల్యే నుండి ముఖ్య మంత్రి స్థాయికి ఎదగడం గర్వంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, తోట లక్ష్మీ కాంత్ రెడ్డి, నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కృష్ణా గౌడ్, టీవీ భాస్కర్, నాగేశ్వరరావు, రాజ సింహ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సూర్య కిరణ్ , బలవంత రెడ్డి, దేవేందర్ ,శ్రీశైలం యాదవ్, శేఖర్, ప్రవీణ్, సాయిరాం గౌడ్, వివి రావు, వీనస్ మేరీ, లక్ష్మి, జ్యోతి, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పంచారామ క్షేత్రాలకు అన్నదాన సమారాధనకు రూ. 5 లక్షలు అందజేత

### సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్

కూకట్ పల్లి, నవంబర్ 8 (ప్రభాత ఉదయం) సామాజిక కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుంటు ఆలయాలకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ తన దైవభక్తిని పుప్పాల అజయ్ కుమార్ తన సేవా భావం నిదర్శనమని ఆలయ పెద్దలు అన్నారు.సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ కార్తీక మాసం సందర్భంగా అమరారామం, సోమారామం, క్షీరారామం, ద్రాక్షారామం, కుమారారామం, పంచారామ క్షేత్రాల్లో ఒక్కో ఆలయంలో రూ. 1 లక్ష చొప్పున అన్నప్రసాదం కోసం 5 లక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ పుప్పాల జ్యోతి రాణి, డా.గంటా యశ్వంత్ రావు, దత్త ప్రసున్న, ఆలయ అధికారులు, ఆలయ ఈవో తదితరులు పాల్గొన్నారు.



## దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులను స్మరించుకోవడం ప్రతి ఒక్క భారతీయుడు కర్తవ్యం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి, నవంబర్ 8 (ప్రభాత ఉదయం)స్వదేశీ ఉద్యమంలో వందేమాతరం ప్రముఖ నినాదంగా మారిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఈగీతం పాత్రను దృష్టిలో ఉంచుకొని, జాతీయ గీతం వందేమాతరం స్వరపరిచి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు అక్టోబర్ 1' వ తేదీ నుంచి దేశం నలుమూల సామూహిక వందేమాతరం గీతాలాపన చేస్తున్న నేపథ్యంలో కూకట్ పల్లీ నియోజకవర్గం బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం కూకట్ పల్లీ బీజేపీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి వందేమాతరం జాతీయ సామూహిక కార్యక్రమంలో పాల్గొని గీతాలపన చేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తిని రగిలించిన ప్రేరణామూర్తి అని పేర్కొన్నారు. ఈ గీతం ద్వారా స్వదేశీ ఉద్యమం ఉత్సాహభరితంగా సాగిందని, తల్లిదేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్శనపల్లి సూర్యారావు, కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, కూకట్‌పల్లీ నియోజకవర్గం బిజెపి అధ్యక్షులు, స్థానిక నాయకులు, మహిళా మోర్చా, యువ మోర్చా కార్యకర్తలు, అలాగే స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజానాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

### అభివృద్ధి, సంక్షేమంలతో ప్రజా పాలన అందిస్తున్న పాలమూరు పులి బిడ్డ

కూకట్‌పల్లి, నవంబర్ 8 (ప్రభాత ఉదయం) జనహృదయ నేత భవిష్యత్తు తరాలకు ఆశాకిరణం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమానికి గుత్తా అమిత్ రెడ్డి చైర్మన్ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ సారథిగా సమర్ధవంతంగా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీరు చూపిస్తున్న మార్గం యువతకు స్ఫూర్తి, ప్రజలకు ఆశ. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలతో పాటు, మీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా, ప్రతి ఇంటా వెలుగులు నింపి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత పని చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, తెలంగాణను సుభిక్షం వైపు నడిపించే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, అరుణ గారపాటి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్, జై సూర్య, నరసింహా యాదవ్, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, అనూష, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, రజిత, జోజమ్మ, విజయలక్ష్మి, లావణ్య, అనిత, కృష్ణవేణి, సాయి భారతి, అహ్మద్, సోను, శేఖర్ యాదవ్, పల్లపు వేణు, సుధీర్, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హ్యూమానిటీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



రాజేంద్రనగర్, నవంబర్ 8(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ వెంకటేశ్వర కాలనీలో హ్యూమానిటీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ట్రినిటీ కమ్యూనిటీ చర్చ్ కి చెందిన డాక్టర్ మణి మాధురి, చి. అపర్ణ, జోసెఫ్, శిల్పా, శరత్ కీర్తనలు నిత్యవసర సరుకులను సమకూర్చారు. ట్రస్ట్ స్థాపకురాలు కమల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ... సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## హృదయాలను జ్ఞాపకాలతో నింపుకొనే ఆత్మీయ కలయిక

### మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే వేడుక:మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



కూకట్‌పల్లి, నవంబర్ 8 (ప్రభాత ఉదయం)కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వివేకానంద ఉద్యానవనం లో మల్లాడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్తీక వనసమారాధన మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఐటీ, పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మాజీ కేంద్ర మంత్రి డా. సముద్రాల వేణుగోపాల చారి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించే ఆత్మీయ భోజనాలతో అందరిలో ఐక్యత పెంపొందుదని, కార్తీక వనసమారాధనలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఆధాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్య సందేశం కార్తీక వనసమారాధనలు మనకు అందిస్తాయని అన్నారు. బ్రాహ్మణ కులస్తులు విద్య, రాజకీయ, ఆర్థిక వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో తులసి శ్రీనివాస్, ఎంవీఎస్. కైలాష్ నాథ్, ఎం.వి. రజిని, పి. వీణ, పి. జయసూర్య, పి. పార్వతి, కె. శంకరనారాయణ, కె. సుధాకర్, ఎం.శాంతి ప్రియా, ఎన్. రామకృష్ణ, ఎన్. లీలా, బ్రాహ్మణ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ గిరి ఆకస్మిక మృతి



పటాన్ చెరు,నవంబర్ 8 (ప్రభాత ఉదయం) : పత్రికా రంగంలో రెండు దశాబ్దాల కాలం నుండి సేవలందించిన సీనియర్ జర్నలిస్ట్ గిరి ప్రసాద్ శనివారం గుండెపోటుతో కన్నుమూశారు. కర్నూలుకు చెందిన ఆయన గత ఇరవై ఏళ్లకు పైగా పటాన్ చెరు నియోజకవర్గంలో పలు సంస్థల తరపున విలేఖరిగా సేవలందించారు. గత నెలలో తన తల్లి మరణంతో తీవ్ర మనోవేదనకు గురైన ఆయన, నిద్రలోనే గుండెపోటుతో మరణించినట్లు తెలుసింది. ఆయనను కలిసేందుకు వెళ్ళిన మిత్రులు ఎంతసేపు తలుపు కొట్టినా స్పందన రాకపోవడంతో, బలవంతంగా తలుపులు తెరిచి చూడగా ఆయన విగతజీవిగా కనిపించారు. గిరి ప్రసాద్ ఆకస్మిక మరణంతో పటాన్ చెరు జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతి జర్నలిస్టులకు తీరని లోటు అని పలువురు అభివర్ణించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608